ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి


హైదరాబాద్‌లో మాజీమంత్రి ప్రశాంత్‌రెడ్డి నివాసంలో..


బోధన్‌లోని శక్కర్‌నగర్ చౌరస్తా వద్ద..


సోన్‌పేట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో జగ్జీవన్‌రాం విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రాం నిరంతరం పాటుపడ్డారని కొనియాడారు. మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని సంఘ సభ్యులు ఆవిష్కరించారు. బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.


నందిపేటలో..


ఆర్మూర్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో..


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


కోటగిరిలో..


మోర్తాడ్‌లో..


వేల్పూర్‌లో..


సాలూరలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..


నీలా గ్రామంలో..


ముప్కాల్‌లో..


ఆర్మూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో..



బోధన్ పట్టణంలో ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో..


ఏఆర్పీ క్యాంపు గ్రామంలో అన్నదానం నిర్వహిస్తున్న గ్రామస్తులు

క్లుప్తంగా

నియామకం



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన అట్లోలి సంజీవ్ బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, మండల అధ్యక్షులు సురేందర్ ఉన్నారు.

కేంద్రంలోని బీజేపీది ప్రజా వ్యతిరేక పాలన



ఆర్మూర్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తోందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు కోరారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువజనుల అభివృద్ధిని అడ్డుకొనే చట్టాలు చేస్తోందని ఆరోపించారు. నాయకులు సూర్య శివాజీ, లక్ష్మి, భాను చందర్, పద్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

7న యువజన సమాజ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో క్షత్రియ యువజన సమాజ్ ద్వైవార్షిక ఎన్నికల నామినేషన్లు ఈనెల 7న స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి సాత్‌పుతే తులసిదాస్ అన్నారు. పట్టణంలోని క్షత్రియ సమాజ్ పాఠశాలలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8న నామినేషన్ల పరిశీలన, 9న నామినేషన్ల ఉపసంహరణ, సాయంత్రం అభ్యర్థుల తుది జాబితా, 10న ఎన్నికల గుర్తులను కేటాయింపు, 14న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ ఉంటుందన్నారు. సాయంత్రం ఓట్ల లెక్కింపు నిర్వహించి విజేతలను ప్రకటిస్తామన్నారు. డిప్యూటీ ఎన్నికల అధికారి దమాంకర్ రవీందర్, సహాయ ఎన్నికల అధికారులు కర్తన్ కిషన్, దొండి రవీందర్, దొండి విశ్వనాథ్, ఎన్నికల సలహాదారులు కర్తన్ మధుసూదన్, బొచ్‌కర్ దత్తాద్రి, సాత్‌పుతే శ్రీనివాస్, జీవి ప్రశాంత్, విశ్వనాథ్ శ్రీను రాజేష్ పాల్గొన్నారు.

నేడు రెంజల్ మండల సమావేశం

రెంజల్(బోధన్): కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో శంకర్ అధ్వర్యంలో రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సరఫరాపై సమావేశం ఉంటుందన్నారు. గ్రామాల వారిగా పూర్తి నివేదికలతో సిబ్బంది హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవీపేట: నవీపేట సొసైటీ ఆవరణలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సీఈఓ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. చైర్మన్ నాల్యకంటి అబ్బన్న, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



మాక్లూర్: మండల కేంద్రంలో శుక్రవారం పశువులకు మండల పశువైద్యసిబ్బంది గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పశువైద్యుడు కిరణ్‌దేశ్‌పాండే, సిబ్బంది గంగాజమున, వినీత, జైల్‌సింగ్, గంగాధర్, శ్రీనువాస్, సుధీర్, పుష్ప, అహ్మద్‌పాషా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు ప్రత్యేక పూజలు

సుభాష్‌నగర్: నగరంలోని లలితాంబ ఆలయంలోగల గోశాలలో శుక్రవారం దుర్గా మహిళా మండలి అధ్యక్షురాలు ముదుప స్వప్న ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి మండలి సభ్యులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్, నాయకులు హాజరయ్యారు.

చలివేంద్రాల ప్రారంభం



డొంకేశ్వర్(ఆర్మూర్): ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తక్షణ చర్యగా పంచాయతీ కార్యదర్శులు డొంకేశ్వర్ మండలంలో ఊరూరా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీపీ కార్యాలయాల ఎదుట నీటి కుండలను ఏర్పాటు చేసి నీటిని పోస్తున్నారు. వేసవి ముగిసే వరకు ఈ చలివేంద్రాలను కొనసాగించనున్నారు.

ముప్కాల్‌లో..



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈవో విజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుకునూర్ స్కూల్ వార్షికోత్సవం



వేల్పూర్: మండలంలోని కుకునూర్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎంఈవో వనజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పాఠశాలకు దత్తత తీసుకొని, అవసరాలను తీరుస్తున్న ఎజిలిటి సంస్థను కొనియాడారు. సంస్థ డైరెక్టరు తిరుపతి దంపతులను సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎం నరేందర్, వైస్ ఎంపీపీ బోజపల్లి సురేష్, శ్రీరాం లింబాద్రి, రాజశేఖర్‌గౌడ్, ఎద్దండి రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



బోధన్‌టౌన్(బోధన్): వరంగల్ కేంద్రంగా సాగంటి ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పట్టణానికి చెందిన అవంతిక ప్రతిభ చాటి అవార్డు అందుకుందన్నారు. ఈసందర్భంగా శుక్రవారం అవంతికను పట్టణంలోని దండోరా కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు హెస్సేన్, డప్పుల చంద్రయ్య, ఈర పురం పోశెట్టి, సుధాకర్, లింబూరి లక్ష్మణ్, డ్రాయింగ్ టీచర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన



రుద్రూర్: మండలంలోని లక్ష్మీపూర్ క్యాంపులో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం సీతారాములు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మూల విరాట్‌కు అభిషేకాలు, ప్రాణ ప్రతిష్ఠ, శాంతి కల్యాణం, ధ్వజస్తంభం ఏర్పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు.

■ ఘనంగా అయ్యప్ప మాస పూజోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో శుక్రవారం అయ్యప మాస పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్రమణ్యేశ్వర స్వామి, వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మెట్ల పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు.

■ నిమిషాంబ దేవి ఆలయంలో పూజలు..

మండల కేంద్రంలోని నిమిషాంబ దేవీ ఆలయంలో శుక్రవారం నకాశీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఆకట్టుకున్న సాధన శూరుల విన్యాసాలు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శుక్రవారం సాధన శూరులు చేపట్టిన విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఇంద్ర జాలంతో అనేక విన్యాసాలను చేపట్టారు. ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలు తొలిగించుటలో భాగంగా మాత్రమే విన్యాసాలు చేసినట్లు వారు తెలిపారు. పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దేశంలో సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం


ఆర్మూర్‌లోని సిద్దుల గుట్టపై పూజలు నిర్వహిస్తున్న జీవన్‌రెడ్డి

- నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి
- పార్టీలో పలువురి చేరిక

నందిపేట్(ఆర్మూర్): దేశంలో సుస్థిర పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. నందిపేటలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గత 10 సంవత్సరాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఆర్మూర్ ప్రాంత అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని తనకు మద్దతు తెలుపాలని కోరారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరు రావు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, అరికెల న ర్సారెడ్డి, ఉర్దు కమిటీ చైర్మన్ తాహెర్, ఆర్మూర్ బాల్కొండ ఇన్‌చార్జిలు వినయ్‌రెడ్డి, సునీలురెడ్డి మాట్లాడారు. అనంతరం

నందిపేట మండలానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మార గంగారెడ్డి, ఆమున్సిపల్ చైర్మన్ లావణ్య, నాయకులు గడుగు గంగాధర్, మందమహిపాల్, పెంట ఇంద్రుడు, దేగాం గంగారెడ్డి, పిప్పెర సాయరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

మోర్తాడ్/బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్ మాజీ సర్పంచ్, సొసైటీ డైరెక్టర్ సామ రాజేందర్, మాజీ ఎంపీటీసీ గైని సాయన్న శుక్రవారం బీఆర్‌ఎస్‌ను వీడీ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ముత్యంరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్‌లోని ప్రజానిలయంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడ్డం లింగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఇప్ప గంగయ్య తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.


నందిపేటలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రారంభించారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, పొద్దుటూరి వినయ్‌రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి, ముక్కెర విజయ్, మల్లారెడ్డి, ఉదయ్, ముత్యం, అమందు సంజీవ్, నవనీత్, గంగా రెడ్డి, భాస్కర్, చిరంజీవి, శ్రీను, హరీష్, పవన్, అనిల్ పాల్గొన్నారు.

సిద్దుల గుట్టపై జీవన్‌రెడ్డి పూజలు..

ఆర్మూర్: పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జిలు వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, హజారి సతీష్ ఉన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు సంతోష్ శుక్రవారం ఎంపీ అర్వింద్ ధర్మపురిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంతోష్‌ను ఇటీవల బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడంతో ఆయన ఎంపీ అర్వింద్‌కు, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

డీసీసీబీ చైర్మన్‌కు ఘన స్వాగతం



వేల్పూర్: మండలకేంద్రానికి శుక్రవారం డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన వేల్పూర్ సొసైటీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి మొదటిసారిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సొసైటి డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు గజమాల, పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. నాగలిని బహూకరించారు. పలు సొసైటీల చైర్మన్లు హన్మంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లింబారెడ్డి, రాజేశ్వర్, డైరెక్టర్లు శంకర్,భీమన్న పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)


స్క్రీన్-1 – గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు) – 11.20, 4.45, 10.10
భరతనాట్యం – 2.00, 7.25

స్క్రీన్-2 – టిల్లు స్క్వేర్ (తెలుగు) – 10.20, 1.20, 4.20, 7.20, 10.20

స్క్రీన్-3 – ది గోట్ లైఫ్ (తెలుగు) – 11.25, 2.40, 6.15, 9.40

స్క్రీన్-4 – ది ఫ్యామిలీ స్టార్ –11.25, 2.50, 6.15, 9.40

పొంచి ఉన్న ప్రమాదం


జాడిజమాల్‌పూర్, బండారుపల్లి గ్రామాల మధ్య వంగిపోయిన స్తంభాలు

బోధన్: సాలూర మండలం జాడిజమాల్‌పూర్ నుంచి బోధన్ మండలం బండారుపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రోడ్డు మీదుగా బోధన్ మండలంలోని రాంపూర్, కల్దుర్కి, సిద్ధాపూర్, ఖండ్‌గాం, బికెనెల్లి, చిన్నమావంది, కొప్పర్గ, హంగర్గ గ్రామాలకు రాకపోకలు సాగుతుంటాయి. భారీ ఈదురు గాలులు వస్తే రోడ్డుపై స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని, స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.